

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

• సీఎన్‌జీ ధరపై కిలోకు రూ.2 వడ్డన
• అమెరికా కొలువులు ఇక కష్టమే!
• రాష్ట్రంలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు
• ఇకపై పాన్‌కార్డులకు క్యూర్ కోడ్
• రేవంత్ సర్కార్‌కు మావోయిస్టుల లేఖ
... లోపలి పేజీల్లో

మంగళవారం TUESDAY 26.11.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 171 ‖ వెల (Price) రూ.6.50

మంగళవారం, సూర్యోదయం: 6-27, సూర్యాస్తమయం: 5-39. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తీక మాసం కృష్ణ పక్షం తిథి: ఏకాదశి తెల్లవారుజామున 3-48 వరకు. నక్షత్రం: హస్త తెల్లవారుజామున 4-34 వరకు. వర్జ్యం: ఉదయం 10-55 నుంచి పగలు 12-44 వరకు. రాహుకాలం: పగలు 2-50 నుంచి సాయంత్రం 4-14 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-42 నుంచి ఉదయం 9-26 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 10-46 నుంచి రాత్రి 11-37 వరకు. అమృతకాలం: రాత్రి 9-46 నుంచి రాత్రి 11-35 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

# పాపం శైలజ.. ప్రాణం పోయింది!

## 14 ఏండ్లకే నూరేండ్లు... 27 రోజులు పోరాడి నిమ్స్‌లో చనిపోయిన వాంకిడి గురుకుల బాలిక

### మమ్ముల చూసుకుంటదని ఆశపడ్డం



హాస్టల్‌లో దీపావళి రోజు మా బిడ్డకు వాంతులు అయినయ్. ఈ విషయం మాకు రెండు రోజుల దాకా ఎవరూ చెప్పలే. దవాఖానకు తీసుకపోయేటప్పుడు సీరియస్‌గా ఉందని చెప్పిన్రు. నిమ్స్‌లో చేర్పించి 20 రోజులైతాంది. బిడ్డ ఆరోగ్యం గురించి డాక్టర్లు, అధికారులు ఎవ్వరూ స్పష్టత ఇవ్వలేదు. డాక్టర్లను అడిగినప్పుడల్లా ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేమన్నరు. గ్యారెంటీ ఇవ్వలేమన్నరు. మా బిడ్డ చనిపోయే దాకా మాకు ఏదీ సరిగా చెప్పలే. మంచిగ చదువుకొని మమ్ముల చూసుకుంటదని ఎంతో ఆశపడ్డం. మా పాప చావుకు అధికారులే కారణం.

-మీరాబాయి, శైలజ తల్లి

**మృత్యువుతో పోరాడి ఓడిన విద్యార్థిని శైలజ.. వాంకిడి గురుకులంలో ఫుడ్‌పాయిజన్‌తో అస్వస్థత**

**రహస్యంగా మృతదేహాన్ని తరలించిన వైద్యులు.. శోకసంద్రంలో మునిగిపోయిన తల్లిదండ్రులు**

**ఎంత మంది మరణిస్తే నీ గుండె కరుగుతుంది: కేటీఆర్ ; గిరిజన బిడ్డకు శాపంగా సర్కారు నిర్లక్ష్యం: హరీశ్**

ఖైరతాబాద్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ): ఉన్నత చదువులు చదివి పుట్టిన ఊరుకు మంచి పేరు తెచ్చి, తల్లిదండ్రులకు ఆసరాగా నిలువాల్సిన ఆ బిడ్డ భవిత ముగిసిపోయింది. 27 రోజుల పాటు మృత్యువుతో పోరాడిన విద్యార్థిని శైలజ కలలను కండ్లలోనే దాచుకుని కండ్లుమూసింది... కానరాని లోకాలకు వెళ్లిపోయింది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతతో చికిత్స పొందుతూ మృత్యువుతో పోరాడిన విద్యార్థిని శైలజ(14) మృతి చెందింది. హైదరాబాద్ నిమ్స్‌లో 23 రోజుల పాటు చికిత్స పొందిన శైలజ పరిస్థితి విషమించడంతో వైద్యులు వెంటిలేటర్ సాయంతో చికిత్స అందించారు. కానీ సోమవారం శైలజ తుదిశ్వాస విడిచినట్టు వైద్యులు స్పష్టంచేశారు. అక్టోబర్ 30న వాంకిడి గిరిజన గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో 64 మంది విద్యార్థినులు

› 11వ పేజీలో

### లంబాడ లా విద్యార్థినిపై లైంగిక దాడి.. హత్య? › 11

ఒంటిపై గాయాలు.. గదిలో రక్తపు మరకలు .. మలక్‌పేటలో కుటుంబసభ్యులు, గిరిజన సంఘాల ఆందోళన

### గురుకులాల్లో మృత్యుఘోష

కాంగ్రెస్ రాజ్యంలో గురుకులాలు మృత్యుకుహరాలుగా మారుతున్నాయి. ఆహారం విషతుల్యమై కొందరు, అనారోగ్యంతో ఇంకొందరు, ఆత్మహత్యలు చేసుకుని మరికొందరు విద్యార్థులు మరణిస్తున్నారు. పిల్లల మరణాలు తల్లిదండ్రులకు తీరని కడుపుకోత మిగుల్చుతున్నాయి.

- 48 రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది మరణాలు
- 23 ఆత్మహత్యలు
- 8 అనుమానాస్పద మరణాలు
- 13 అనారోగ్య మృతులు
- ఫుడ్‌పాయిజన్‌తో చనిపోయినవారు 4
- 886 అస్వస్థతకు గురైన విద్యార్థుల సంఖ్య





లగచర్ల గిరిజన, దళిత, పేద రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వ దమనకాండకు నిరసనగా మహబూబాబాద్‌లో సోమవారం నిర్వహించిన గిరిజన మహాధర్నాలో ప్రసంగిస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్; చిత్రంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు. మహాధర్నాకు భారీసంఖ్యలో హాజరైన రైతులు, కార్యకర్తలు

అన్న.. అదానీ.. అల్లుడు.. తమ్ముడు!

# ఆ నలుగురి కోసమే రేవంత్

లగచర్లలో మొన్న జరిగింది అధికారులకు వ్యతిరేక ప్రదర్శన కాదు. అధికారులు వెళ్తే రైతులు నిరసనే తెలిపిండ్రు.. అదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పోతే ఉరికించి కొడుతరు. ఇదే వాస్తవం. భారతదేశంలో చాలా గొప్పోడిననుకునే ప్రధానమంత్రి నరేంద్రమోదీయే రైతుల ఆందోళనతో నల్లచట్టాలను వెనక్కితీసుకున్నడు. అలాంటి రైతులతోనే రేవంత్‌రెడ్డి పెట్టుకున్నడు.

- కేటీఆర్



### వీళ్లపైనే రేవంత్ ధ్యాస.. వాళ్ల ప్రయోజనాల కోసమే పనులు

- ముఖ్యమంత్రి పనిచేసేది పేద ప్రజల కోసం కాదు
- మహాలక్ష్మి అన్నడు.. మహారాష్ట్రలో తన్నులు తిన్నడు
- లగచర్లకు అధికారులు పోతే నిరసన తెలిపిండ్రు
- సీఎం రేవంత్‌రెడ్డి పోతే ఉరికించి కొట్టుడు ఖాయం
- ఎస్సీ, ఎస్టీ, బీసీల భూములూ గుంజుకుంటున్నరు
- కాంగ్రెస్ గిరిజన ఎమ్మెల్యేలు రాళ్ల దాడి చేస్తరట!
- ఇది కేసీఆర్ దళం, ఎవరికీ భయపడేది లేదు
- మానుకోట గిరిజన మహాధర్నాలో కేటీఆర్

వరంగల్, నవంబర్ 25(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : పేదలు, రైతుల కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పని చేయడంలేదని.. సొంత అన్న, అదానీ, సొంత అల్లుడు, సొంత తమ్ముడి కోసమే పనిచేస్తున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఫార్మా విలేజీ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి సొంత అల్లుడి ఫార్మా దుకాణం కోసం పేద రైతుల భూములను గుంజుకుంటున్నాడని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి సీఎం కుర్చీలో కూర్చొని మరో పది రోజులైతే ఏడాదవుతుందని, అసెంబ్లీ

› 2వ పేజీలో



### నేను వద్దన్నా సీఎం చేస్తుండు

ఫార్మాపై గుర్నాథ్‌రెడ్డి స్పందనను వివరించిన గిరిజనులు

సీఎం దగ్గరికి తీసుకువెళ్తానన్నాడని తెలిపిన రైతులు › 3

# ఫార్మా పొగ... సిమెంట్ సెగ!

## కొడంగల్‌లో కాలుష్య పరిశ్రమల కలవరం

- ఫార్మా కంపెనీలకు తోడుగా అదానీ సిమెంట్ ప్లాంటు
- 9 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో సన్నాహాలు
- ప్రభుత్వానికి ఆసక్తి వ్యక్తీకరణ ప్రతిపాదన సమర్పణ
- సీఎం రేవంత్ ప్రెస్‌మీట్‌లో సంచలనం వెలుగులేకి
- లగచర్ల ఫార్మాతో ఇప్పటికే కొడంగల్ ఉక్కిరిబిక్కిరి

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, నవంబరు 25 (నమస్తే తెలంగాణ): కొడంగల్‌లో ఫార్మా క్లస్టర్ ఏర్పాటుకు రేవంత్ సర్కారు కసరత్తు చేయడంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఆ ప్రాంత రైతాంగంపై మరో పిడుగుపాటు! కొడంగల్ నియోజకవర్గంలో ఫార్మా పొగనే కాదు... సిమెంటు సెగ కూడా పెట్టేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీవ్ర స్థాయిలో కసరత్తు చేస్తున్నది. అందునా... అదానీ ఆధ్వర్యంలో ఈ సిమెంటు ప్లాంటు ఏర్పాటుపై ఇప్పటికే ప్రభుత్వానికి ఆసక్తి వ్యక్తీకరణ (ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్-ఈవోఐ) కూడా సమర్పించారు. రామన్నపేటలో ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది సిమెంటు గ్రైండింగ్ యూనిట్‌ను మాత్రమే... కానీ కొడంగల్‌లో కాలుష్యం ఎక్కువగా ఉండే సిమెంటు ప్లాంటు ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్టు తెలుస్తున్నది. రామన్నపేటలో యూనిట్ సామర్థ్యం 6 మిలియన్ మెట్రిక్ టన్నులు కాగా... కొడంగల్‌లో 9 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ప్లాంటు ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నారు. తెలంగాణలో అదానీ సామ్రాజ్య విస్తరణకు రూపుదిద్దుకుంటున్న ప్రణాళిక జాబితాను సీఎం రేవంత్‌రెడ్డి తన ప్రెస్‌మీట్‌లో మీడియాకు ఇచ్చారు. ఇందులో కొడంగల్‌లో అదానీ సిమెంట్




› 3వ పేజీలో



### బీసీ కులాల పునర్వ్యవస్థీకరణ ?

- సర్వే నివేదిక వచ్చాక ప్రతిపాదనలు రూపొందిస్తాం › 6
- ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపైనా అభ్యంతరాలు వస్తున్నాయి
- ఇప్పటివరకు 1224 విజ్ఞప్తులు
- నేడు కూడా బహిరంగ విచారణ
- బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

### 6 టన్నుల డ్రగ్స్ పట్టివేత

అండమాన్‌లో పట్టుకున్న కోస్ట్‌గార్డ్ › 7

ఆరుగురు మయన్మార్ జాతీయుల అరెస్ట్

# అదానీపై పీఛేముడ్

## వంద కోట్ల విరాళం వాపస్ ఇస్తున్నట్టు సీఎం వెల్లడి

- అధిష్ఠానం అక్షింతలతో నిర్ణయం
- పార్లమెంట్‌లో నిలదీత భయం
- వివరణ ఇచ్చాకే ఢిల్లీకి రావాలని కాంగ్రెస్ అధిష్ఠానం అల్టిమేటం
- ఢిల్లీ పర్యటనకు రాజకీయ సంబంధం లేదని సీఎం వివరణ
- బీఆర్‌ఎస్ హయాంలో అదానీకి కాంట్రాక్టులంటూ హడావుడి
- కేంద్ర ప్రాజెక్టులను రుద్దే ప్రయత్నంలో అభాసుపాలు
- ఫ్రస్ట్రేషన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి
- 28వ సారి హస్తిన యాత్ర



హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ): అదానీతో దోస్తీ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెనుకడుగు వేశారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఇచ్చిన రూ.100 కోట్ల విరాళాన్ని వాపస్ ఇస్తున్నట్టు సీఎం ప్రకటించారు. కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి వచ్చిన ఆదేశాల మేరకే సీఎం ఈ ప్రకటన చేసినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.. రూ.100 కోట్లు విడుదల చేయొద్దంటూ అదానీకి ఆదివారం లేఖ రాశామని చెప్పారు. ఇప్పటివరకు ఆదానీతో సహా ఏ సంస్థ నుంచీ తెలంగాణ ప్రభుత్వం నిధులు తీసుకోలేదని తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ వివాదాల్లో చిక్కుకోవడం ప్రభుత్వానికి ఇష్టం లేదని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు

› 5వ పేజీలో

# ఒప్పందాలన్నీ రద్దు చేయాలి



- దావోస్ ఒప్పందాల సంగతేంది?
- అదానీ అవినీతి బయటకు రాగానే రేవంత్ యూటర్న్: హరీశ్‌రావు

హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ విరాళంగా ఇచ్చిన రూ.100 కోట్ల నిధులను వెనక్కి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు సరే.. మరి మిగతా ఒప్పందాల సంగతేంది రేవంత్‌రెడ్డీ?' అని ఆయన ఎక్స్‌వేదికగా ప్రశ్నించారు. అదానీ అవినీతి మీద జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేయాలని రాహుల్‌గాంధీ డిమాండ్ చేస్తున్న సమయంలో దావోస్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అదానీతో చేసుకున్న రూ.12,400 కోట్ల ఒప్పందాల సంగతేమిటని ప్రశ్నించారు. అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు పన్నిన కుట్రల సంగతి కూడా బయటపెట్టాలని పేర్కొన్నారు. '20 వేల మెగావాట్ల థర్మల్ ప్లాంట్ పెడతామనే ప్రతిపాదనతో వస్తే, మర్యాదపూర్వకంగా కలిసి చాయ్ తాగించి పంపించేశాం. కానీ, కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు

› 5వ పేజీలో




• మాజీ సర్పంచ్‌కు మిగిలిన దారి ఇదే..



సీఎం సోదరుల వేధింపులు భరించలేక 22న ఆత్మహత్య చేసుకున్న కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సాయిరెడ్డి అంతిమయాత్ర ప్రభుత్వ ఆంక్షల మధ్య కొనసాగింది. సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి ముందు బారికేడ్లు ఏర్పాటు చేయడంతో అటునుంచి వెళ్లే మార్గం లేక ఇలా ఇరుకు గల్లీ నుంచి సాయిరెడ్డి మృతదేహాన్ని తరలించాల్సి వచ్చింది.

# కొండారెడ్డిపల్లి అష్టదిగ్బంధం

- గ్రామానికి వెళ్లే రోడ్లన్నీ బారికేడ్లతో మూసివేత
- మీడియా, రాజకీయ నేతలకు నో ఎంట్రీ
- సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి ముందు రోడ్డు క్లోజ్
- మాజీ సర్పంచ్ సాయిరెడ్డికి కన్నీటి వీడ్కోలు
- భయంతో చివరి చూపునకు రాని స్థానికులు

మహబూబ్‌నగర్, నవంబర్ 25 (నమస్తేతెలంగాణ ప్రతినిధి): నాగర్‌కర్నూల్ జిల్లా కొండారెడ్డిపల్లిని పోలీసులు అష్టదిగ్బంధం చేశారు. మీడియా, రాజకీయ పార్టీ నాయకులు ఎవరూ గ్రామంలోకి రాకుండా రోడ్లన్నీ బారికేడ్లతో మూసివేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి ఎదుట ఉన్న రోడ్డును కూడా క్లోజ్ చేశారు. దాదాపు 14 ఏండ్లపాటు గ్రామ సర్పంచ్‌గా కొనసాగిన 85ఏండ్ల సాయిరెడ్డి అంతిమయాత్ర అధికారం విధించిన ఆంక్షల మధ్య సాగింది. అందరితో కలివిడిగా ఉండే ఆయన.. స్థానికుల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న నేతను గ్రామస్తులు కడసారి చూడాలనుకున్నా భయంతో బయటకురాలేని దుస్థితి. అధికారం విధించిన నిర్బంధంతో బయటకు అడుగుపెట్టలేదు. సాయిరెడ్డి కడుపున పుట్టిన పిల్లలు, సోదరులు, బంధువులు మాత్రమే కన్నీటి వీడ్కోలు పలకగా.. నిర్బంధానికి, అవమాన భారానికి ఇక సెలవంటూ సాయిరెడ్డి పార్థివదేహం కట్టెల్లో కాలిపోయింది. కానీ గ్రామస్థుల్లో మాత్రం భయం నెలకొన్నది. ఆ రోజు గ్రామంలో ఏం జరిగిందని ఆరా తీస్తే మాకు తెలియదని, మేము పొలం వద్దకు వెళ్లాం.. అని చెబుతున్నారు.

### ఉదయం 5 గంటలకే పోస్టుమార్టం

ఈ నెల 22న మాజీ సర్పంచ్ పాంకుంట్ల సాయిరెడ్డి (85) సీఎం సోదరుల వేధింపులు భరించలేక క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. నాటి నుంచి ఆయన భౌతికకాయం మార్చురీలోనే ఉన్నది. అతడి పెద్ద కొడుకు వెంకట్‌రెడ్డి తన కూతురు వద్దకు అమెరికా వెళ్లడంతో ఆయన వచ్చేవరకు మార్చురీలోనే ఉంచాలని కుటుంబసభ్యులు నిర్ణయించారు. ఇక్కడ పోలీసులు పహారా

› 6వ పేజీలో